తెలంగాణ ప్రభుత్వము
కలెక్టర్ (పంచాయతీ విభాగం) గారి కార్యాలయము,జగిత్యాల.

::సర్క్యూలర్::

**సర్క్యూలర్ నం.ఏ5/1069/2020-Pts.,** **Dt: 09.07.2020.**

విషయము:జగిత్యాల జిల్లా –గ్రా.పంలు –గ్రామ పంచాయతీలలో యం.జి.యన్.ఆర్.ఇ.జి.యస్. క్రింద చేపట్టిన పనులకు తిరిగి చెలించే పద్ధతిపై గ్రామ పంచాయతీ నిధుల నుండి చెల్లింపులు చేయుట– సూచనలు జారీచేయనైనది.

సందర్భము: కమీషనర్, ఆర్.డి.గారి సర్క్యులర్ నం.6543/ఇజి ఎస్/ఎస్పిఎం (టి)/ఇసి2/2019, తేది.16.12.2019.

★★★★★

గామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దటానికి, అట్టి సాధనకు వైకుంట దామము మరియు కంపోస్ట్ షెడ్ వంటి కొన్ని పనులను ప్రతిష్టాత్మకముగా ప్రభుత్వము చేపట్టింది.

దీని ప్రకారం, జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎంజిఎన్ఆర్ఇజియస్ క్రింద వైకుంట ధామం మరియు కంపోస్ట్ షెడ్లను చేపట్టాలని సర్పంచులందరికి ఆదేశాలు ఇవ్వడం జరిగినది. కానీ, చాలా వరకు గ్రామ పంచాయతిలలో పనులు ప్రారంభించబడలేదు.మరియు ప్రారంభించిన పనులు కూడా వివిధ దశలలో పూర్తి కాకుండా నిలిచి పోయినవి.

ఇట్టి విషయంలో జగిత్యాల జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు తెలియచేయునదేమనగా, ఒకవేళ ఎంజిఎన్ఆర్ఇజియస్ క్రింద ఏదైనా పనిని అమలు చేయడానికి మెటీరియల్ కొనుగోలు కోసం గ్రామ పంచాయతీ నిధుల నుండి ముందస్తుగా ఖర్చు చేసినట్లయితే , ఎంజిఎన్ఆర్ఇజియస్ నిధులు అందిన తరువాత ఆ మొత్తాన్ని గ్రామ పంచాయతీ ఖాతానకు తిరిగి చెల్లించుటకు కమీషనర్, గ్రామీణ ఉపాధికల్పన గారు సందర్భములోని సర్క్యులర్ ద్వారా సూచనలు జారీ చేసినారు.

తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 32 (ఎఫ్)ప్రకారం, సర్పంచులందరూ గ్రామ పంచాయతీలలో పచ్చదనం కొరకు మొక్కల పెంపకం చేపట్టవలయును. మరియు సెక్షన్ 32(ఇ) ప్రకారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించవలెను. అంతేకాకుండా గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు ప్రభుత్వము వారు సూచించిన పనులు అన్నింటిని చేపట్టవలసియున్నది.

కావున జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు, ప్రారంభం కాని పనులను మరియు పని మొదలై వివిద దశలలో నిల్చిపోయిన పనులను వెంటనే పూర్తి చేయుటకు మరియు కమీషనర్, ఆర్.డి.గారి ఆదేశాల మేరకు అవసరమున్న యెడల FTO జనరేట్ అయిన పిదప రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షలు) లేదా FTO విలువలో 50% ఏది తక్కువ మొత్తము అవుతుందో (గతములో చెల్లింపు చేయబడిన మొత్తాన్ని మినహాయించి), గ్రామ పంచాయతీ తీర్మానము మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారి ధృవీకరణతో గ్రామ పంచాయతీ నిధుల నుండి తిరిగి చెల్లింపు చేయు పద్ధతిపై చెల్లింపులు చేయుటకు సూచించనైనది.

ఈ విషయములో ఏదైనా ఉల్లంఘన జరిగినట్లయితే తీవ్రముగా పరిగణించబడుతుంది. మరియు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని నియమ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడును.

9/7/20.

కలెక్టర్ (పంచాయతీ విభాగము) ,
జగిత్యాల.

**టు.**
జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు,
జగిత్యాల జిల్లాలోని అన్ని మండల పంచాయతీ అధికారులకు,
జగిత్యాల జిల్లాలోని అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులందరికీ .
డివిజినల్ పంచాయతీ అధికారులు, జగిత్యాల, కోరుట్ల, మెటుపల్లి గారలకు.
జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, DRDA జగిత్యాల గారికి.
ముఖ్య కార్యనిర్వాహక అధికారి, జిల్లా పరిషత్, జగిత్యాల గారికి.
అదనపు కలెక్టర్ జగిత్యాల గారికి.